క్లుప్తంగా

క్యాలెండర్లు ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న భట్టి విక్రమార్క

ఖమ్మం సహకారనగర్: కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్లను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. మంగళవారం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో క్యాలెండర్లను ఆవిష్కరణ మాట్లాడారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని సంక్షేమ పథకాలు, జావీద్ ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలను క్యాలెండర్‌లో పొందుపర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు పాల్గొన్నారు.

డీడీకి వినతి

ఖమ్మం సహకారనగర్: ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ అయిన బిల్లుల వరకే ఆదాయ పన్ను చెల్లించేందుకు అనుమతివ్వాలని పీఆర్టీయూ నాయకులు జిల్లా ఖజానాశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.సత్యనారాయణకు మంగళవారం ఆయన చాంబర్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు మాట్లాడుతూ.. ఉద్యోగుల, ఉపాధ్యాయుల సరెండర్ లీవులు, పీఆర్సీ ఏరియర్స్ బిల్లులు, సప్లమెంటరీ బిల్లులు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఖాతాల్లో జమకాలేదన్నారు.పీఆర్టీయూ నాయకులు యలమద్ది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


అంతరాయం లేని విద్యుత్ అందించాలి

కూసుమంచి: వ్యవసాయానికి కోతలు లేకుండా అంతరాయం లేని విద్యుత్‌ను అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కూసుమంచిలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలోని భక్తరామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందటం లేదన్నారు. మల్లెల సన్మంతరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మండల ఇన్‌చార్జ్ బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, నాయకులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, వెంకటేశ్వర్లు, శ్రీను, కర్ణబాబు, గన్యానాయక్, సంగయ్య బాసూనాయక్ పాల్గొన్నారు.

క్రీడలతోనే ఐకమత్యం

ఖమ్మం సహకారనగర్: క్రీడలు విద్యార్థుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ విజయకుమారి, 55, 56వ డివిజన్ల కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, పీఈటీ క్రాంతికిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా


ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

నేలకొండపల్లి/కామేపల్లి(కారేపల్లి): నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం హెల్త్ వెల్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైక్లింగ్, జుంబా డాన్స్, యోగా, కేన్సర్‌పై సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.రాజేష్ అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.శ్రావణ్‌కుమార్, హెచ్ఈఓ వీరన్న, అనూష, సుగుణ, ఉమ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కామేపల్లిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా ర్యాలీని డిప్యూటీ డీఎంహెచ్ఓ జి.రాంబాబు మంగళవారం ప్రారంభించారు. కామేపల్లి పీహెచ్‌సీ కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి నెల్లూరి చందన, వైద్య సిబ్బంది ధూప్‌సింగ్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	రైటర్ పద్మభూషణ్
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	పఠాన్
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	అమిఘోస్

\- ఖమ్మంగాంధీచౌక్

ఆదాయంపై నజర్..!



ఖమ్మం కేఎంసీ

పన్నుల వసూళ్లపై నగర పాలక సంస్థ దృష్టి

- క్రమేణా పెరుగుతున్న కేఎంసీ ఆదాయం
- నిర్దేశించిన లక్ష్యాల మేరకు వసూళ్లు
- వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన

ఖమ్మంమయూరిసెంటర్: ఆదాయ వనరులపై ఖమ్మం నగర పాలక సంస్థ నజర్ పెట్టింది. వివిధ రకాల పన్నులను వసూలు చేసేందుకు పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తుండటంతో కేఎంసీకి ఆదాయం గణనీయంగా పెరుగుతోంది. ఈ వసూళ్లతో పాటు ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు విడుదలయ్యాయి. ఈ క్రమంలో ఆదాయ వృద్ధితో పాటు సంస్థ చెల్లించాల్సిన బిల్లుల్లో కూడా జాప్యం జరగడం లేదు. ఇక ఆస్తి పన్నుల వసూలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్లపై కూడా మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో ఈ రాబడి కూడా పెరిగింది. నిర్దేశించిన లక్ష్యాల మేరకు వసూళ్లు సాధిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేఎంసీకి సమకూరే ఆదాయాన్ని బట్టి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను రూపొందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే కేఎంసీ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేస్తున్న అధికారులు ఆదాయ వనరులను చూపించేలా రూపొందిస్తున్నారు.

ఇప్పటివరకు రూ.73.34 లక్షల వసూళ్లు..

ట్రేడ్ లైసెన్స్ ఫీజుల ద్వారా ఇప్పటి వరకు రూ.73.34 లక్షలు వసూలయ్యాయి. కార్పొరేషన్‌కు ఈ లైసెన్స్ ఫీజులు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. అయితే సదరు ఫీజులను వసూలు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో భారీగా పెండింగ్‌లో పడ్డాయి. దీంతో కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో బృందాలను ఏర్పాడి ఫీజులు చెల్లించకుంటే జరిమానాలు విధిస్తామని హెచ్చరించడంతో వసూళ్లు బాగానే జరిగాయి. నగర పాలక సంస్థకు చెందిన దుకాణాల అద్దెలు గతంలో పెండింగ్‌లో ఉండగా.. ప్రస్తుతం వసూళ్లయినా వివరాలు ఇలా ఉన్నాయి.

ఆదాయ వనరులు	వసూళ్లు(రూ.లక్షల్లో)
అద్దెలు	రూ. 61.30
మ్యుటేషన్	రూ.49.80
ప్రకటన బోర్డులు	రూ. 49.80
బిల్డింగ్ అనుమతులు	రూ. 21.68

మందకొడిగా సాగుతున్న రంగాలు..

ఆదాయ వనరులు	వసూళ్లు	బకాయి
పంపు పన్నులు	రూ.కోటి	రూ.9 కోట్లు
ఆస్తి పన్నులు	రూ.17కోట్లు	రూ.28 కోట్లు

సీఎం హామీ నిధులు విడుదల..

2016–17, 2017–18 సంవత్సరాలకు సంబంధించి సీఎం హామీ నిధులు రూ.60 కోట్లు విడుదలయ్యాయి. దీంతో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు అవకాశం ఏర్పడింది. ఇక వీడీవోస్ కాలనీలోని సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి కాగా.. మార్కెట్‌కు, ప్రకాష్‌నగర్ వైకుంఠధామానికి కలిపి రూ.2.85 కోట్లు విడుదలయ్యాయి. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5.43 కోట్లు విడుదలయ్యాయి. పట్టణ ప్రగతి కార్యక్రమానికి రూ.6.77 కోట్లు విడుదలయ్యాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి రూ.35 లక్షలు, బస్తీ దవాఖానాల నిర్మాణాలకు రూ.25 లక్షలు విడుదలయ్యాయి.

పనులు త్వరగా పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్‌ప్రసాద్

నేలకొండపల్లి: మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ ఈఈ శ్యామ్ ప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, విద్యా కమిటీ చైర్మన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.పనులు పూర్తి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి మన ఊరు మన బడి కార్యక్రమంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. నేలకొండపల్లి మండలానికి రూ.4.50 కోట్లు పనులు మంజూరైనందునా పనులు కూడా అదే విధంగా పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం పాఠశాల వారీగా రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి శివ, ఆర్అండ్‌బీ డీఈఈ చంద్రశేఖర్, ఏఈ దేవేందర్, సర్పంచ్‌లు రాయపూడి నవీన్, భూక్యా సుధాకర్, మస్తాన్, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, నరేష్, చిరంజీవి, విద్యా కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


జలబిందెలతో వస్తున్న మహిళలు

కూసుమంచి: గురువాయిగూడెం గ్రామంలోని శ్రీసీతారామ ఆలయ ఐదో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. అర్చకుల వేద మంత్రోచ్చరణ నడుమ పలువురు దంపతులు పూజలు చేయగా.. మహిళలు జలబిందెలతో వచ్చి బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం రమ, ఎంపీటీసీ బాణోత్ సుజాత, మాజీ సర్పంచ్‌లు సారబుడ్ల నారాయణరెడ్డి, భిక్షం నాయక్; బొల్లంపల్లి రమాదేవి పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నేలకొండపల్లి: భద్రాచలంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు మంగళవారం మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యాన వాహన ర్యాలీ చేపట్టి కాంగ్రెస్ పార్టీ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దోసపాటి కల్పన, రేగూరి వాసవి, నాయకులు బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి నాగరాజు, లక్కం ఏడుకొండలు, మార్తి కోటి, చల్లగుండ్ల భద్రయ్య, యాకూబ్‌మియా, సూరేపల్లి రవి, మాగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడి గ్రామ ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందిన వెంకన్న కుటుంబానికి మంగళవారం 50 కేజీల బియ్యం వితరణగా అందించారు. గత ఆరేళ్లుగా కుల,మత,రాజకీయాలకతీతంగా చిమ్మపూడి గ్రామంలో చనిపోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పావురాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఈ నెల 27, 28 తేదీల్లో ఖమ్మం వైరారోడ్డులోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను మాదిగ, మాదిగ ఉపకులాలు పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్‌మాదిగ కోరారు. మంగళవారం ఖమ్మంలో ఈ మహాసభలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీని మరిచిందన్నారు. ఇకనైన ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 28 ఏళ్లుగా మాదిగలు చేస్తున్న ఉద్యమాన్ని వర్గీరణ లక్ష్యంగా యాతాకుల భాస్కర్ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.వీర, కోటేశ్వరావు, గురవయ్య, నరేష్, సంజీవరావు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అధ్వానమంటూ.. ఆందోళన


చెత్త బుట్టలతో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండా పంచాయతీలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉందంటూ గ్రామస్తులు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట చెత్త బుట్టలతో ఆందోళనకు దిగారు. గ్రామంలో ఇంటింటికి చెత్త సేకరణకు ప్రభుత్వం ట్రాక్టర్, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసినప్పటికీ రోజుల తరబడి చెత్త సేకరణకు రాకపోవడంతో ప్రతి ఇంట్లో చెత్త పేరుకుపోయి కంపు కొడుతుందని వాపోయారు. అంతేకాక డ్రెయిన్లు శుభ్రం చేయకపోవడంతో ఎక్కడికక్కడే చెత్త చేరి కంపు కొడుతుందని నివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి గేటు వాల్స్, పైపులకు లీకులతో మిషన్ భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. చెత్తను తరలించే ట్రాక్టర్‌కు డీజిల్ లేదని నెలరోజులుగా డంపింగ్ యార్డు సమీపంలోనే ఉంచారని తెలిపారు. బ్లీచింగ్ అంటూ సున్నం బస్తాలతో కాలం గడుపుతున్నారని ఆరోపణ చేశారు. సర్పంచ్ వచ్చి సమాధానం చెప్పాలంటూ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి గాంధీతో వాదనకు దిగారు. అయిన ఎంతకు సర్పంచ్ రాకపోవడంతో ఈ సమస్యలపై ఎంపీడీఓ, డీపీఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పాలకులు, అధికారులు తమ బాధలను గుర్తించి రోగాల బారిన పడకుండా చూడాలని కోరారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్..


సీతయ్యకు ట్రైసైకిల్ అందజేస్తున్న సుధీర్‌బాబు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెంకు చెందిన దివ్యాంగుడు లింగనబోయిన సీతయ్యకు వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు మంగళవారం ట్రై సైకిల్‌ను అందజేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సైకిల్ అందజేశాక ఆయన మాట్లాడుతూ..పార్టీ అధ్యక్షుడు వైఎస్.షర్మిల ఉమ్మడి జిల్లాలో ప్రజాప్రస్థాన పాదయాత్ర చేసినప్పుడు దివ్యాంగులకు అండగా నిలుస్తానని హామీ ఇవ్వడంతో సీతయ్యకు ట్రై సైకిల్ అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలస్యం రవితో పాటు నాయకులు రాంబాబు నాయక్, ఎండపల్లి వెంకయ్య, గుగులోత్ రూప్లానాయక్, బానోత్ వీరునాయక్, అడపా ఆంజనేయులు, చంద్రగిరి సత్యం, కొంగర వీరాంజనేయులు, ఉపేంద్ర, ఉమ, పిచ్చమ్మ, వీరన్న పాల్గొన్నారు.

రేపు వైఎస్సార్‌టీపీ కార్యాలయ ప్రారంభం..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంరూరల్ మండలం సాయి గణేష్‌నగర్‌లో రోడ్డు నం.1లో ఈ నెల 16న వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని వైఎస్ విజయమ్మ ప్రారంభిస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దెల ప్రసాద్ రావు, మండల అధ్యక్షులు ఎండపల్లి వెంకయ్య, గుగులోతు రూప్ల నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు వీరునాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన..

తిరుమలాయపాలెం: మండలంలోని ఇస్లావత్ తండాలో మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్మారక విగ్రహ నిర్మాణానికి వైఎస్సార్‌టీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు నీలం రమేష్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్త బాలాజీరావు, మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ, నాయకులు బిక్కు, వెంకన్న, బాలాజీ, దేవ్‌సింగ్, బాబురావు, లక్‌పతి, హుస్సేన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

రఘునాథపాలెం/తిరుమలాయపాలెం: రఘునాథపాలెం మండలంలోని కోటపాడులో ఎంపీపీ భూక్యా గౌరి, వైస్ ఎంపీపీ గుత్తా రవి, తిరుమలాయపాలెం మండలంలోని ఎద్దుళ్లచెరువులో ఎంపీపీ బోడ మంగిలాల్, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాసులు మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు రామకృష్ణ, జయరాం, ఎంపీఓలు రాజేశ్వరి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సాహితీ, సర్పంచ్‌లు బాతుల రమణీసుధాకర్, బైరి మౌనిక, ఉపసర్పంచ్ కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు మాధవి, మున్వర్ పాషా, తిరుమలాయపాలెం పీహెచ్‌సీ వైద్యుడు రామారావు, కో ఆప్షన్ సభ్యుడు సైపుద్దీన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత

డైరీ ఆవిష్కరణలో మంత్రి పువ్వాడ


డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి అజయ్‌కుమార్, పక్కన ప్రజాప్రతినిధులు, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) డైరీని మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐజేయూ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఆర్‌జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావుతో పాటు నర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణమురారి, ఆవుల శ్రీనివాస్, మైసా పాపారావు, శివ పాల్గొన్నారు.

చిన్నారులను అభినందించిన మంత్రి..

ఖమ్మంమయూరిసెంటర్: మహారాష్ట్రలో జరిగిన 28వ యూరో-ఏషియా ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ జూనియర్ లెవెల్ పోటీల్లో నగరానికి చెందిన మౌంట్‌ఫోర్ట్ పాఠశాల విద్యార్థినితో పాటు మెడల్స్ సాధించిన చిన్నారులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందించారు. మౌంట్‌ఫోర్ట్ పాఠశాలలో 6వ తరగతి చదవుతున్న చిట్టా తపస్వి ఉత్తమ ప్రతిభ కనపరచి గోల్డ్, బ్రాంజ్ మెడల్ సాధించింది. అలాగే కరాటేలో వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను మంత్రి అభినందించారు.

మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ..


అదనపు కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీగుంటుమల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే మహాశివరాత్రి మహోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుండు లక్ష్మీనారాయణ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, టీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఈఓ చుండూరి రామకోటేశ్వరరావు, అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మతో పాటు కేసగాని రవి, రామారావు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, నగర ఏసీపీ పీ.వీ.గణేష్‌ను ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసి శివరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించారు.

కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి


మాట్లాడుతున్న కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

తిరుమలాయపాలెం: కేసీఆర్ ప్రభుత్వ నియంత, కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బచ్చోడు గ్రామంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోమోదీ ప్రభుత్వం సామాన్యుల సంక్షేమం కోసం పనిచేస్తుంటే రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అవినీతి, నియంత, కుటుంబ పాలన చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్, నల్లగట్టు శ్రీనివాస్, నాయకులు ఉపేందర్, గోవర్ధన్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌తో మైనార్టీలకు ఒరిగిందేమి లేదు'


సమావేశంలో మాట్లాడుతున్న సలాం

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు తీరని నష్టం చేసిందని, కేవలం ఓట్ల కోసమే మైనార్టీలను వినియోగించుకున్నారని తన్జీమ్-ఏ-ఇన్సాఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలాం అన్నారు. మంగళవారం నెహ్రూనగర్‌లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 12 శాతం రిజర్వేషన్, వక్ఫ్ భూముల రక్షణ, మైనార్టీలకు ఉపాధి అవకాశాలు, రుణమాఫీ అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ఇప్పుడు మొండి చేయి చూపించారన్నారు. మైనార్టీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఆ నిధులను ఖర్చు చేయడం లేదని మండిపడ్డారు. సంఘ నాయకులు ఎస్‌కె.సైదా, ఎండీ రెహ్మాన్, నిజాంపేట్ యాకూబ్, తుమ్మలగడ్డ యాకుబ్, ఎండీ. షరీఫ్, ఎండీ. భాషబాయ్, ఎస్‌కె. ఖాసీం, పాషా, అష్రఫ్, ఎంఏ ఆలీం, ఎస్‌కె.చాన తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ నేతపై చర్యలు తీసుకోవాలి'

ఖమ్మం మామిళ్లగూడెం: దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రెంటాల సమత ఆత్మహత్యాయత్నానికి కారకుడైన బీఆర్ఎస్ నాయకుడు బెల్లం వేణుపై చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావు డిమాండ్ చేశా రు. ఈమేరకు మంగళవారం సమతను ఆమె నివాసంలో పరామర్శించి మాట్లాడారు. ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వీరభద్రంతో పాటు లిక్కి కృష్ణారావు,భద్రునాయక్, ఎస్.కే.నజీమా, శ్రీనివాసరెడ్డి, మస్తాన్, రవీంద్రనాయ క్, ఉపేంద్రనాయక్, రమ్య, అఖిల్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

రఘునాథపాలెం: మండలంలోని పువ్వాడనగర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం గ్రామ సర్పంచ్ కాంపాటి లలితరవి, ఉపసర్పంచ్ షేక్ హసీనాలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తేళ్ళూరి నరసింహారావు, నారపోగు విజయ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంపాటి రవి, షేక్ సిద్దిక్, సురబోయిన వీరన్న, భూక్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై కళాజాతా


అవగాహన కల్పిస్తున్న సభ్యులు

ఖమ్మం వైద్యవిభాగం: జానపద కళాజాతాల ద్వారా ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో ఎనిమిది రోజుల పాటు జరగనున్న అవగాహన కార్యక్రమాలను ఖమ్మం బస్టాండ్‌లో మంగళవారం ఎయిడ్స్ అండ్ లెప్రసీ అడిషనల్ డీఎంహెచ్ఓ ఎల్.ప్రవీణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలూరి రాము జానపద కళా బృందం ద్వారా అవగాహన కల్పించాక ఆమె మాట్లాడుతూ.. హెచ్ఐవీ సోకిన వారు పెద్దాస్పత్రిలోని ఏఆర్‌టీ కేంద్రంలో వెళ్లి పేర్లు నమోదు చేయించుకుని మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు సత్యకుమార్, ఎం.డీ.అలీ, రామకృష్ణ, వీరయ్య పాల్గొన్నారు.

పుల్వామా అమరవీరులకు నివాళి

2019లో జరిగిన పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వీర జవాన్‌ల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం పలు పాఠశాలలు, కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీలు చేపట్టడంతో పాటు రక్తదాన శిబిరాలు చేర్పాటు చేశారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. వీర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మం స్పోర్ట్స్: ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్


ఖమ్మం సహకారనగర్: ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ నారాయణ పాఠశాల విద్యార్థులు


కూసుమంచి: గట్టుసింగారంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న యువత